ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 05.03.2026 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత్, ఫిన్లాండ్ దేశాలు పర్యావరణ సహకారం, వలసలు, మొబిలిటీ భాగస్వామ్యం, గణాంకాలు వంటి వివిధ రంగాల్లో అనేక ఒప్పందాలను కుదుర్చుకున్నాయి.
2. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ సాయంత్రం న్యూఢిల్లీలో రైసినా డైలాగ్ 11వ సంచికను ప్రారంభించారు.
3. రాజ్యసభకు జరిగే ద్వైవార్షిక ఎన్నికలకు, కాంగ్రెస్ పార్టీ ఆరుగురు అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది.
4. ముంబై, వాంఖడే స్టేడియంలో జరుగుతున్న టి20 ప్రపంచకప్ రెండవ సెమీ ఫైనల్లో ఇంగ్లాండ్ జట్టు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది.

**FUR REV DAY PM-FINLAND PREZ MEETING**

భారత్, ఫిన్లాండ్ దేశాలు పర్యావరణ సహకారం, వలసలు, మొబిలిటీ భాగస్వామ్యం, గణాంకాలు వంటి వివిధ రంగాలలో అనేక ఒప్పందాలను ఈరోజు న్యూఢిల్లీలో కుదుర్చుకున్నాయి. ప్రధానమంత్రి నరేంద్రమోదీ - ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్‌తో విస్తృత శ్రేణి రంగాలలో ద్వైపాక్షిక సహకారాన్ని బలోపేతం చేయడంపై చర్చలు జరిపారు. బహుపాక్షిక వేదికలలో సహకారంతో సహా పరస్పర ఆసక్తి ఉన్న ప్రాంతీయ, అంతర్జాతీయ సమస్యలపై ఇరువురు నేతలు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈరోజు ప్రపంచంలోని అన్ని దేశాలు అస్థిరత, అనిశ్చితి దశను ఎదుర్కొంటున్నాయని ఉమ్మడి ప్రకటనలో తెలిపారు. ఉక్రెయిన్ నుండి పశ్చిమాసియా వరకు, ప్రపంచ వ్యాప్తంగా అనేక ప్రాంతాలు కొనసాగుతున్న సంఘర్షణలను చూస్తున్నాయని అన్నారు.

**(బైట్ - నరేంద్ర మోడీ)**

సైనిక ఘర్షణలు మాత్రమే ఏ సమస్యను పరిష్కరించలేవనే అభిప్రాయంపై ఇరు దేశాలు ఏకగ్రీవంగా ఉన్నాయని ప్రధానమంత్రి మోదీ అన్నారు. 2026 ప్రారంభంలో, చారిత్రాత్మక భారత్-ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంతకాలు జరిగినట్లు మోదీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ ఒప్పందం భారత్, ఫిన్లాండ్ దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడి, సాంకేతిక సహకారాన్ని మరింత బలోపేతం చేస్తుందన్నారు.

**(బైట్ - నరేంద్ర మోడీ)**

ఈ సందర్భంగా ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ మాట్లాడుతూ.. భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలలో ఒకటని, ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటి అని అన్నారు. యూరోపియన్ యూనియన్, భారత్ లో మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం, వ్యూహాత్మక భాగస్వామ్యం చాలా ముఖ్యమైనవని అన్నారు.

**(బైట్ - అలెగ్జాండర్ స్టబ్)**

ఫిన్లాండ్ అధ్యక్షుడు నాలుగు రోజుల భారతదేశ పర్యటన నిమిత్తం నిన్న న్యూఢిల్లీ చేరుకున్నారు.

**NSD**

**RAISINA DIALOGUE**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ సాయంత్రం న్యూఢిల్లీలో రైసినా డైలాగ్ 11వ సంచికను ప్రారంభించారు. ఫిన్లాండ్ అధ్యక్షుడు డాక్టర్ అలెగ్జాండర్ స్టబ్ ప్రారంభ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని కీలక ప్రసంగం చేశారు. ఈ సంవత్సరం ఇతివృత్తం సంస్కార - Assertion, Accommodation, Advancement వాదన, వసతి, పురోగతిగా ఉన్నాయి. రైసినా డైలాగ్ అనేది భౌగోళిక రాజకీయాలు, భౌగోళిక ఆర్థిక శాస్త్రంపై భారత్ నిర్వహిస్తున్న 2016 నుండి న్యూఢిల్లీలో ఏటా జరిగే ప్రధాన సమావేశం. మూడు రోజుల ఈ సమావేశంలో 110 దేశాల నుండి సుమారు రెండు వేల 700 మంది పాల్గొంటారు. ఈ సదస్సులో అంతర్జాతీయ సమాజం ఎదుర్కొంటున్న అత్యంత సవాలుతో కూడిన సమస్యలను పరిష్కరించడానికి ప్రపంచ

నేతలు, విధాన నిర్ణేతలు, నిపుణులు అంతర్జాతీయ సమస్యలు  వ్యూహాత్మక సహకారంపై చర్చించనున్నారు.

**NSD**

**CONGRESS LIST**

రాజ్యసభకు జరిగే ద్వైవార్షిక ఎన్నికలకు, కాంగ్రెస్ ఆరుగురు అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. తెలంగాణ నుంచి అభిషేక్ మను సింఘ్వి, వేం నరేందర్ రెడ్డి నామినేషన్లు దాఖలు చేయగా, ఛత్తీస్‌గఢ్ నుంచి ఫూలో దేవి నేతమ్, హర్యానా నుంచి కరంవీర్ సింగ్ బౌధ్, హిమాచల్ ప్రదేశ్ నుంచి అనురాగ్ శర్మ, తమిళనాడు నుంచి ఎం క్రిస్టోఫర్ తిలక్ బరిలో నిలిచారు. పది రాష్ట్రాల్లోని 37 రాజ్యసభ స్థానాలకు నామినేషన్ల దాఖలుకు గడువు ఈరోజుతో ముగుస్తుంది. ఈ నెల 16న పోలింగ్ జరుగుతుంది. మహారాష్ట్రలో ఏడు స్థానాలు, తమిళనాడులో ఆరు స్థానాలు, బీహార్, పశ్చిమ బెంగాల్‌లో ఒక్కొక్క స్థానం, ఒడిశాలో నాలుగు స్థానాలు, అస్సాంలో మూడు స్థానాలు, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, హర్యానాలో ఒక్కొక్క స్థానం, హిమాచల్ ప్రదేశ్‌లో ఒక స్థానం ఖాళీగా ఉన్నాయి.

**NSD**

**NEW NITISH KUMAR - RAJYA SABHA**

బీహార్ ముఖ్యమంత్రి, జెడి(యు) అధ్యక్షుడు నితీష్ కుమార్ ఈరోజు రాజ్యసభ ఎన్నికలకు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. పాట్నాలోని బీహార్ శాసనసభలో కార్యదర్శి సమక్షంలో నామినేషన్ దాఖలు చేశారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, బీహార్  ఉప ముఖ్యమంత్రులు సామ్రాట్ చౌదరి, విజయ్ సిన్హా, పలువురు నేతలు  హాజరయ్యారు. రాబోయే రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేస్తానని కుమార్ ఇంతకుముందే ప్రకటించారు. బీహార్ శాసనసభ ఉభయ సభలతో పాటు పార్లమెంటు ఉభయ సభలలో సభ్యుడిగా ఉండాలనేది తన కోరిక అని కుమార్  సామాజిక మాధ్యమం పోస్ట్ లో నీతీష్ కుమార్ తెలిపారు. బీహార్ ప్రజలతో తనకున్న సంబంధం కొనసాగుతుందని, కొత్త ప్రభుత్వానికి పూర్తి మద్దతు  మార్గదర్శకత్వం అందిస్తానని కూడా  నీతీష్ కుమార్ హామీ ఇచ్చారు.

**NSD**

**JAYANT- SKILL**

భారత్ అతి చిన్న, అత్యంత చురుకైన శ్రామిక శక్తితో ప్రపంచంలోని ప్రపంచ నైపుణ్య రాజధానిగా మారే దిశగా స్థిరంగా అడుగులు వేస్తోందని నైపుణ్యాభివృద్ధి వ్యవస్థాపకత శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి అన్నారు. నైపుణ్యాభివృద్ధి, వృత్తి విద్య  శ్రామిక శక్తి చైతన్యంలో భారత్, ఫిన్లాండ్ దేశాల మధ్య సహకారాన్ని బలోపేతం చేయడానికి మార్గాలను అన్వేషించడానికి న్యూఢిల్లీలో ఆ దేశ ఉపాధి మంత్రి మాటియాస్ మార్టినెన్‌తో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించిన సందర్భంగా ఆయన ఈరోజు మాట్లాడుతూ... మన దేశ జనసంఖ్యా బలం ఫిన్లాండ్ సాంకేతిక  పరిజ్ఞానం, వృత్తిపరమైన సామర్థ్యం, నైపుణ్య రంగంలో సహజ భాగస్వామ్యాన్ని సృష్టిస్తాయని చౌదరి అన్నారు.

**NSD**

**JITENDRA- AWARD**

న్యూఢిల్లీలో 26 మంది యువ వైద్య నిపుణులకు కేంద్ర శాస్త్ర విజ్ఞాన మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఈరోజు పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ సమావేశంలో ప్రసంగిస్తూ, దేశంలో ఆరోగ్య సంరక్షణ సేవల భవిష్యత్తును బలోపేతం చేయడానికి యువ వైద్యులను వారి వృత్తిపర ప్రస్థానం ప్రారంభ దశలోనే గుర్తించడం చాలా ముఖ్యమని మంత్రి అన్నారు. వైద్య నిపుణులను వారి వృత్తి ప్రారంభ దశల్లో ప్రోత్సహించడం వల్ల వారు వేగంగా అభివృద్ధి చెందుతున్న వైద్య రంగంలో రాణించడానికి మ వారి జ్ఞానాన్ని నిరంతరం నవీకరించడానికి ప్రేరణ లభిస్తుందని అన్నారు. సాంకేతికత రోగ నిర్ధారణ చికిత్సను గణనీయంగా మెరుగుపరిచినప్పటికీ, రోగి సంరక్షణలో అనుభవం, క్లినికల్ అంతర్ దృష్టి కీలక పాత్ర పోషిస్తున్నందున వైద్యుడి పాత్ర భర్తీ చేయలేనిదిగా ఉందని  జితేంద్ర సింగ్ అన్నారు.

**NSD**

**CRICKET T20 WORLD CUP**

ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచ కప్‌లో భాగంగా ఈ సాయంత్రం ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరుగుతున్న రెండవ సెమీఫైనల్లో భారత్, ఇంగ్లాండ్‌తో  తలపడుతున్నాయి. ఇంగ్లాండ్ జట్టు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. కడపటి వార్తలు అందే సమయానికి భారతజట్టు 1 వికెట్ కోల్పోయి 12 పరుగులు సాధించింది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు ఆదివారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగే ఫైనల్స్ లో న్యూజిలాండ్‌తో తలపడుతుంది.

**NSD**

**MANDAVIYA- REVIEW MEETING**

2026 ఆసియా క్రీడలకు భారతదేశం చేస్తున్న సన్నాహాలను కేంద్ర క్రీడా మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా ఈరోజు సమీక్షించారు. ఈ సంవత్సరం క్రీడలు సెప్టెంబర్ 19 నుండి అక్టోబర్ 4 వరకు జపాన్‌లోని ఐచి-నగోయాలో జరుగుతాయి. న్యూఢిల్లీలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశానికి అధ్యక్షత వహించిన డాక్టర్ మాండవియా, ఈ సంవత్సరం క్రీడలలో నలభైకి పైగా క్రీడా విభాగాలలో 700 మందికి పైగా భారతీయ అథ్లెట్లు పోటీ పడతారని అంచనా వేస్తున్నట్లు తెలియజేశారు. అథ్లెట్ సంక్షేమం, క్రీడా కౌశల్యానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పునరుద్ఘాటించారు. క్రీడలలో దేశం కొత్త మైలురాళ్లను సాధించడంలో నిర్మాణాత్మక తయారీ, బలమైన మద్దతు వ్యవస్థలు సకాలంలో ప్రణాళిక కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొంటూ, అందరి భాగస్వాముల మధ్య సమన్వయ ప్రయత్నాల అవసరాన్ని కూడా మాండవ్య ఈ సందర్భంగా  నొక్కి చెప్పారు.

**NSD**

**JAISHANKAR OMAN**

పశ్చిమాసియాలో కొనసాగుతున్న సంఘర్షణపై విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ ఈరోజు ఒమన్ విదేశాంగ మంత్రి సయ్యద్ బదర్ బిన్ హమద్ బిన్ హమూద్ అల్బుసైదీతో మాట్లాడారు.

**NSD**

**INDIAN EMBASSY UAE**

పశ్చిమాసియాలో ఘర్షణల నేపథ్యంలో యుఎఇ లోని భారతీయులందరూ అప్రమత్తంగా, ప్రశాంతంగా ఉండాలని, యుఎఇ అధికారుల భద్రతా మార్గదర్శకాలను పాటించాలని అధికారిక సలహాలను పాటించాలని అబుదాబిలోని భారత రాయబార కార్యాలయం సూచించింది. అసాధారణ పరిస్థితుల దృష్ట్యా వైమానిక గగనతలం, సాధారణ షెడ్యూల్ విమాన కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అడ్వైజరీ తెలిపింది. అయితే, భారత్ యుఎఇ విమానయాన సంస్థలు యుఎఇ అధికారుల సమన్వయంతో దేశంలోని పలు గమ్యస్థానాలకు పరిమితమైన నాన్-షెడ్యూల్ విమాన కార్యకలాపాలను ప్రారంభించాయి.

**NSD**

**FOREIGN SECY - IRAN EMBASSY**

భారత ప్రభుత్వం తరపున ఢిల్లీలోని ఇరాన్ రాయబార కార్యాలయంలో విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ఈరోజు సంతాప పుస్తకంలో సంతకం చేశారు. ఇరాన్ సుప్రీం నాయకుడు ఆయతుల్లా అలీ ఖమేనీ మరణం పట్ల మిస్రీ సంతాపం తెలిపారు.

**NSD**

**PM- FRENCH PRESIDENT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మ్యాక్రాన్ తో మాట్లాడారు. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు, చర్చలు, దౌత్యం ద్వారా పరిస్థితులను సాధారణ స్థితికి తీసుకురావాలనే అంశంపై ఇరువురు తమ అభిప్రాయాలను పంచుకున్నట్లు మోదీ సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు.

**NSD**

## FUR REV DAY PM-FINLAND PREZ MEETING

India and Finland today exchanged several agreements in different areas including Environmental cooperation, migration and mobility partnership and Statistics in New Delhi today. Prime Minister Narendra Modi today held discussion with President of Finland Alexander Stubb on strengthening bilateral cooperation across a wide spectrum of areas. They also exchanged perspectives on regional and global issues of mutual interest,

including cooperation in multilateral fora. In his joint statement, Prime Minister Narendra Modi said today the world is going through a phase of instability and uncertainty. He said, from Ukraine to West Asia, several regions across the world are witnessing ongoing conflicts. Mr Modi added that in such a global environment, India and Europe, two major diplomatic powers are entering a golden era in their relations. Prime Minister Modi said, that the growing cooperation between India and Europe is strengthening global stability, development, and shared prosperity.

(Byte - Narendra Modi)

Prime Minister Modi said, India and Finland are unanimous that military conflict alone cannot resolve any issue. He said, whether in Ukraine or West Asia, both countries will continue to support every effort for an early end to conflict. He added that India and Finland believe in rule of law, dialogue, and diplomacy. Mr Modi noted, at the beginning of 2026, a historic India-European Union Free Trade Agreement was signed. He said, this agreement will further strengthen trade, investment, and technological cooperation between India and Finland.

(Byte - Narendra Modi)

On the occasion, President of Finland Alexander Stubb said, India is one of the world's largest democracy and one of the fastest-growing economies in the world. He said, the trade agreement and the strategic partnership that was forged between the European Union and India is of great significance.

(Byte - Alexander Stubb)

President of Finland arrived in New Delhi yesterday on a four day state visit to India. He was received by Minister of State for External Affairs Kirti Vardhan Singh. This is the first visit of President Stubb to India in his present capacity. He is scheduled to meet President Droupadi Murmu at Rashtrapati Bhavan. Vice President C. P. Radhakrishnan will also call on the visiting dignitary. President Stubb will be the Chief Guest and Keynote Speaker at the 11th Raisina Dialogue 2026 in the national capital this evening.

**RAISINA DIALOGUE**

Prime Minister Narendra Modi will inaugurate the 11th edition of Raisina Dialogue in New Delhi this evening. President of Finland, Dr. Alexander Stubb will join the inaugural session as the Chief Guest, and deliver the keynote address. The Raisina Dialogue is India’s flagship conference on

geopolitics and geo-economics, committed to addressing the most challenging issues facing the international community. The Raisina Dialogue will witness participation of representatives from 110 countries including Ministers, former Heads of State and Heads of Government, Members of Parliament, Military Commanders, and Captains of Industry, among others.bThe theme this year is "Saṁskāra - Assertion, Accommodation, Advancement”. Over the course of three days, decision makers and thought leaders of the world will engage each other across conversations in various formats, over six thematic pillars. These pillars include Contested Frontiers: Power, Polarity, and Periphery, Repairing the Commons: New Groups, New Guardians, New Avenues and Trade in the Time of Tariffs: Recovery, Resilience, Reinvention. Around 2700 participants from 110 countries will be joining the Dialogue in-person. The proceedings will be viewed by millions across the world on various digital platforms.

**MANDAVIYA- REVIEW MEETING**

Union Sports Minister, Dr Mansukh Mandaviya today reviewed India’s preparations for the Asian Games 2026. This year’s games will be held in Aichi-Nagoya, Japan from September 19 to October 4. Chairing a high-level meeting in New Delhi, Dr Mandaviya informed that over 700 Indian athletes are expected to compete across more than forty sports discipline at this year’s games. The Minister reaffirmed the government’s commitment to athlete welfare and performance. He said that every possible support, from training and sports science to logistics, kit support, food support and medical care, will be provided so that the athletes can prepare without distractions and deliver their best at the games. The Minister also emphasised the need for coordinated efforts among all stakeholders, stating that structured preparation, strong support systems and timely planning will play a crucial role in helping the nation achieve new milestones at the games

**JITENDRA- AWARD**

Science and Technology Minister Dr Jitendra Singh today conferred upon awards to 26 young medical professionals in New Delhi. Addressing the conclave, the Minister said that recognising young doctors at an early stage

of their careers is important for strengthening the future of healthcare services in the country. He said that encouraging medical professionals during their formative years motivates them to pursue excellence and to continually update their knowledge in a rapidly evolving medical landscape. Speaking about the changing nature of medical practice, the Minister said that the healthcare sector is undergoing a revolutionary transformation with the advent of new technologies and artificial intelligence. He said, while technology has significantly improved diagnosis and treatment, the role of a doctor remains irreplaceable because experience and clinical intuition continue to play a crucial role in patient care.

**JAYANT- SKILL**

Minister of State for Skill Development and Entrepreneurship Jayant Chaudhary today said country is steadily moving towards becoming the global skill capital of the world with its one of the youngest and most dynamic workforce. He said this while holding a bilateral meeting with Finland's Minister of Employment Matias Marttinen in New Delhi to explore ways to strengthen cooperation between the two nations in skill development, vocational education and workforce mobility. Mr Chaudhary said country's demographic strength and Finland's technological and vocational excellence create a natural partnership in the skills sector. He added that discussions focused on strengthening institutional cooperation and creating pathways for skilled youth to access global opportunities while maintaining high standards of training and mobility.

**JAISHANKAR OMAN**

External Affairs Minister Dr S Jaishankar today spoke with Oman's Foreign Minister Sayyid Badr bin Hamad bin Hamood Albusaidi on the ongoing conflict in West Asia.

**INDIAN EMBASSY UAE**

Indian Embassy in Abu Dhabi has advised all Indian nationals in the UAE to remain vigilant, calm, adhere to the safety guidelines of the UAE authorities and follow official advisories in the wake of conflict in the West Asia. The

advisory said that the airspace and regular scheduled flight operations continue to be temporarily suspended in view of the exceptional circumstances. However, the Indian and the UAE airlines have commenced limited non-scheduled flight operations to multiple destinations in India, in coordination with the UAE authorities. The Embassy said stranded Indian nationals can avail these flights by contacting their respective airlines. For those stranded after 28th February and whose visas have expired, the UAE Federal Authority for Identity, Citizenship, Custom and Port Authority have announced a waiver of overstay fines for visitors and others unable to depart due to these exceptional circumstances. The Embassy of India in Abu Dhabi and the Consulate in Dubai and their outsourced passport, consular and visa services are continuing to function normally. For any query and concern, Indian nationals in the UAE can contact 24x7 helplines. These are toll free number: 800-46342, WhatsApp: +971 543090571. The query can be raised through email to pbsk.dubai@mea.gov.in and ca.abudhabi@mea.gov.in.

## FOREIGN SECY - IRAN EMBASSY

Foreign Secretary Vikram Misri today signed the condolence book at the Embassy of Iran in Delhi on behalf of the Government of India. Mr Misri offered condolences at the death of Supreme Leader of Iran Ayatollah Ali Khamenei.

## CONGRESS LIST

Congress has released a list of six candidates for the Rajya Sabha Biennial elections. Party leader Abhishek Manu Singhvi and Vem Narender Reddy have been nominated from Telangana. Meanwhile Phulo Devi Netam has been fielded from Chhattisgarh, Karamvir Singh Boudh from Haryana, Anurag Sharma from Himachal Pradesh and M Christopher Tilak from Tamil Nadu. Filing of nominations for 37 Rajya Sabha seats across ten states will close today. Polling will be held on the 16th of this month. Seven seats in Maharashtra, six seats in Tamil Nadu, five seats each in Bihar and West Bengal, four seats in Odisha, three seats in Assam, two seats each in Telangana, Chhattisgarh and Haryana, and one seat in Himachal Pradesh are falling vacant.

## NEW NITISH KUMAR - RAJYA SABHA

Bihar Chief Minister and JD(U) president Nitish Kumar filed his nomination papers for the Rajya Sabha elections today. The nomination was filed at the Bihar Legislative Assembly in Patna before the Secretary. High-profile leaders present included Union Home Minister Amit Shah and BJP national president Nitin Nabin. Earlier, in a social media post, Mr Kumar said that it has been his desire to become a member of both Houses of the Bihar Legislature as well as both Houses of Parliament. He also expressed gratitude to the people of Bihar for placing their trust in him to serve as the Chief Minister of Bihar for over 2 decades. He added that Bihar today is presenting a new dimension of development and dignity because of the confidence shown by the people. He also assured that his connection with the people of Bihar will continue and that he will extend full support and guidance to the new government. Meanwhile, some JD(U) workers protested outside the Chief Minister’s residence in Patna, expressing opposition to his possible move to the Rajya Sabha. They said people had voted in the 2025 Assembly elections in the name of Nitish Kumar and urged him not to shift to Delhi. Earlier, the BJP had announced two candidates for the Rajya Sabha elections, including national leader Nitin Naveen, while NDA ally Upendra Kushwaha is set to get a second consecutive term.

## CRICKET T20 WORLD CUP

In the ICC Men's T20 World Cup, India will face England in the second Semi-final at the Wankhede Stadium in Mumbai this evening. The match will start at 7 PM Indian time. Earlier yesterday, riding on an unbeaten century by Finn Allen, New Zealand defeated South Africa by nine wickets in the first semi-final clash at Eden Gardens in Kolkata. Chasing a target of 170 runs set by South Africa, New Zealand overhauled the score in just 12.5 overs losing only one wicket. New Zealand had won the toss and opted to bowl first. South Africa scored 169 losing eight wickets in stipulated 20 overs. Finn Allen was adjudged the Player of the Match. The winner of today's match will face New Zealand in the finals on Sunday at the Narendra Modi Stadium in Ahmedabad.